క్లుప్తంగా

బాధిత కుటుంబానికి రూ.50వేలు ఆర్థిక సాయం



కంచికచర్ల : నిరుపేదలను తమ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటోందని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ పేర్కొన్నారు. కంచికచర్ల వసంతకాలనీకి చెందిన లారీడ్రైవర్ నోముల వెంకటేశ్వరరావు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ అరుణకుమార్ శుక్రవారం బాధితుడు వెంకటేశ్వరరావు కుటుంబసభ్యులకు రూ.50వేలను ఆర్థికసాయంగా అందజేశారు. రోడ్డు ప్రమాదంలో వెంకటేశ్వరరావు తీవ్రంగా గాయడపటం అత్యంత బాధాకరమని, బాధిత కుటుంబానికి ప్రభుత్వపరంగా కూడా ఆదుకుంటామని తెలిపారు. వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు వేమా సురేష్‌బాబు పాల్గొన్నారు.

ప్రింటర్ బహూకరణ



జగ్గయ్యపేట: రిపబ్లిక్ డే దినోత్సవాన్ని పురస్కరించుకుని బలుసుపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 2008–09 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు హెచ్‌ఎం శెట్టి దుర్గాప్రసాద్ చేతుల మీదుగా పాఠశాలకు ప్రింటర్‌ను బహూకరించారు. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న పూర్వ విద్యార్థులను ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

విద్యార్థులకు నోటుపుస్తకాలు అందజేత



కంచికచర్ల : అరుంధతీయ సేవాసమితి ఆధ్వర్యంలో పేద, మధ్యతరగతి కుటుంబాల అభ్యున్నతికి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు సమితి అధ్యక్షుడు ముండ్లపాటి పోతురాజు తెలిపారు. గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకుని స్థానిక అరుంధతీనగర్‌లో విద్యార్థులకు సేవా సమితి ఆధ్వర్యంలో ఉచితంగా నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. జాతీయజెండాను ఎగురవేశారు. గాంధీజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.విద్యార్థులు పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. ఎంపీటీసీ సభ్యులు మాదుగుల మధుబాబు, కేడీసీసీ బ్యాంకు మేనేజర్ కొండూరు రమేష్, సేవా సమితి సభ్యులు మాదుగుల పాపారావు, నెమలి వాసు, ఐలపోగు నాగేశ్వరరావు, యద్దనపూడి మణిమ్మ, మాధవి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అమ్మవారికి సామూహిక కుంకుమ పూజలు



జగ్గయ్యపేట అర్బన్ : స్థానిక నకాశిబజారులో వేంచేసియున్న శ్రీకనకదుర్గ అమ్మవారి ఆలయ 33వ వార్షికోత్సవ ఉత్సవాన్ని శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా వేకువజాము నుంచే పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు రామప్పపంతులు ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకాలు, లక్షనామములతో కుంకుమార్చన, సామూహిక కుంకుమ పూజలు చేశారు. భక్తులకు ఇబ్బంది లేకుండా ఆలయ దేవస్థానం ఇంప్రూవ్‌మెంట్ ప్రైవేటు కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఫ్లెక్సీ ధ్వంసంపై ఫిర్యాదు



జగ్గయ్యపేట అర్బన్: స్థానిక మిట్టగూడెంలోని జెడ్పీ బాలికల హైస్కూల్ సమీపంలో ఇటీవల వైఎస్సార్ సీపీ వారు ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీని గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన ఘటనపై ఆపార్టీ నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్ఐ ఆనందకుమార్ సంఘటన స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు. ఫ్లెక్సీని ధ్వంసం చేసిన వ్యక్తిని కూడా గుర్తించినట్లు ఎస్ఐ తెలిపారు.



పెనుగంచిప్రోలులో జెండా వందనం చేస్తున్న సర్పంచి వి.పద్మకుమారి, సిబ్బంది



పేట మున్సిపల్ ఆఫీసులో జెండావందనం చేస్తున్న విప్ ఉదయభాను, నాయకులు



నందిగామలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న జడ్జి శ్రీనివాసరావు, న్యాయమూర్తులు

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



రామ్‌కో సేత్‌రామల్ విద్యామందిరంలో చిన్నారికి బహుమతులు అందజేస్తున్న శ్రీవాస్తవ



చిల్లకల్లులో జాతీయ నాయకులకు నివాళులర్పిస్తున్న ఏఎస్సై శ్రీనివాసులు, సిబ్బంది



పెనుగంచిప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో వేడుకల్లో పాల్గొన్న అధికారులు



వత్సవాయి మండల పరిషత్ కార్యాలయంలో వేడుకల్లో పాల్గొన్న అధికారులు, నాయకులు



పేట రెవెన్యూ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న డీటీ, అధికారులు, సిబ్బంది

జగ్గయ్యపేట: గణతంత్ర దినోత్సవ వేడుకలను జగ్గయ్యపేట నియోజకవర్గంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, పాఠశాలల వద్ద జాతీయపతకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. జాతీయ నాయకుల చిత్ర పటాలకు అధికారులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిల్లకల్లు ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో రమేష్‌బాబు, గరికపాడు చెక్‌పోస్టు వద్ద ఇన్‌చార్జి సురేష్, పోలీస్‌స్టేషన్ వద్ద ఏఎస్సై శ్రీనివాసులు జాతీయ జెండాలను ఎగరవేశారు. గండ్రాయి, చిల్లకల్లు, అనుమంచిపల్లి, పోచంపల్లి, గౌరవరం గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది జాతీయ జెండాలను ఎగరవేశారు. ధర్మవరప్పాడుతండ రామ్‌కో సిమెంట్ కర్మాగారంలోని సేత్ రామల్ విద్యామందిర్‌లో జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రెసిడెంట్ ఆషిష్ కుమార్, శ్రీవాస్తవ విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

జగ్గయ్యపేట పట్టణంలో...

జగ్గయ్యపేట అర్బన్: గణతంత్ర దినోత్సవ వేడుకలను జగ్గయ్యపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయజెండాను ఎగురవేశారు. మహాత్మా గాంధీ విగ్రహానికి, డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం విప్ ఉదయభాను మాట్లాడుతూ రాష్ట్రంలో పేదరికాన్ని రూపుమాపేందుకు దేశంలో మరెక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను అమలుచేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందుకు నడిపిస్తున్నారని కొనియాడారు. అనంతరం పట్టణంలోని జెడ్పీ బాలికల, బాలుర హైస్కూళ్లు, మార్కెట్ యార్డు, ఎస్‌జీఎస్ కళాశాల, విజేత పబ్లిక్ స్కూల్‌లో నిర్వహించిన వేడుకల్లో ఉదయభాను పాల్గొని మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. మున్సిపల్ కమిషనర్ నాగమల్లేశ్వరరావు, కేడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, ఏఎంసీ చైర్మన్ మానేపల్లి బ్రహ్మం, పార్టీ పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీకాంత్, పట్టణ యూత్ అధ్యక్షుడు ఆవాల భవానీప్రసాద్, మున్సిపల్ కౌన్సిలర్లు వట్టెం మనోహర్, గింజుపల్లి వెంకట్రావు, ఖాదర్‌బాబు, పార్టీ నాయకులు తన్నీరు నాగేంద్ర, కాశి కిషోర్, బద్దూనాయక్, కన్నమాల శామ్యూల్, మొహిద్దీన్, పింగళి నరసింహారెడ్డి, గోగుల వెంకయ్య, ఎస్‌జీఎస్ కళాశాల ప్రిన్సిపాల్ అంకయ్యానాయుడు, ఏవో కే.సత్యనారాయణరావు, బాలికల, బాలుర హైస్కూల్స్ హెచ్‌ఎంలు వాణి, మాధవీలత, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గుంటక లక్ష్మీనారాయణ, న్యాయవాదులు సామినేని రాము, బూడిద నరసింహారావు పాల్గొన్నారు. పేట పోలీసు సర్కిల్ కార్యాలయం వద్ద సీఐ జానకీరామ్, పోలీసుస్టేషన్ వద్ద ఎస్ఐ ఆనందకుమార్, ఫైర్‌స్టేషన్‌లో ఫైర్ ఆఫీసర్ మురళీకృష్ణ, ఆర్అండ్‌బీ కార్యాలయంలో డీఈఈ పరశురామ్, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రార్ బాలాజీ, సబ్‌జైలులో సూపరిండింటెంట్ పట్టాభి ఆధ్వర్యంలో జెండా వందనం చేశారు. విజ్ఞాన్, విజేత పాఠశాలలు, వాగ్దేవి మహిళా కళాశాలలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో విజ్ఞాన్ స్కూల్ కరస్పాండెంట్ తన్నీరు నాగేశ్వరరావు, డైరెక్టర్ తన్నీరు సుధారాణి, విజేత ప్రిన్సిపాల్ కేవీ.రత్నం, డైరెక్టర్ కేపీ.దాసు, వాగ్దేవి కళాశాల కరస్పాండెంట్ బుస్సా సరిత, ప్రిన్సిపాల్ సురేష్ పాల్గొని జాతీయజెండాను ఎగురవేశారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్ వట్టెం మనోహర్ పాల్గొన్నారు.

పెనుగంచిప్రోలు మండలంలో..

పెనుగంచిప్రోలు: మండలంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాయలంలో ఎంపీడీవో హర్షసాయి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ కె.లక్ష్మీకల్యాణి, శ్రీతిరుపతమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఆలయ ఈవో కె.రమేష్‌నాయుడు, పీహెచ్‌సీలో వైద్యాధికారి పి.ఇందిర, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ సీహెచ్ కె.దుర్గాప్రసాద్, సచివాలయం వద్ద కార్యదర్శి శ్యామ్, ప్రభుత్వ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయిలు, వసతి గృహాల్లో వార్డెన్లు, జెడ్పీ హైస్కూల్స్‌లో హెచ్‌ఎంలు, మండల వనరుల కేంద్రంలో ఎంఈఓ రవీంద్ర నాయక్ జాతీయ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమాల్లో సర్పంచి వేల్పుల పద్మకుమారి, ఎంపీపీ మార్కపూడి గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి, శ్రీతిరుపతమ్మవారి ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు, మైనింగ్, పూసల సంఘం కార్పొరేషన్ డైరెక్టర్లు బత్తుల రామారావు, చేనికుమారి, ఎంపీటీసీ సభ్యులు కాకాని స్రవంతి, చాట్ల సుశీల, జంగం వీరమ్మ, ముసిబోయిన శివకృష్ణ, మండల సమాఖ్య అధ్యక్షురాలు కాకాని పద్మ, ఏపీవో తిరుపతయ్య, ఏవో సిద్ధారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వత్సవాయి మండలంలో..

వత్సవాయి : గణతంత్ర దినోత్సవ వేడుకలను వత్సవాయి మండలంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో ఎం.రమేష్‌బాబు, ఎంపీపీ కొలుసు రమాదేవి, జెడ్పీటీసీ యేశపోగు దేవమణి, ఎమ్మార్సీ వద్ద ఎంఈవో ఎల్.నాగరాజు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ అభిమన్యు, వత్సవాయి పంచాయతీ కార్యాలయం వద్ద ఈవో ఇమామ్‌సాహెబ్, సర్పంచి భూక్యా సీతమ్మ జెండా ఎగురవేశారు. గ్రామసచివాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు, సొసైటీల వద్ద కార్యదర్శులు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జెండా వందనం చేశారు. చిన్నారులకు మిఠాయిలను పంచిపెట్టారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు బొగ్గవరపు వెంకటరాజారావు జెండా వందనం చేశారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షులు గుత్తా శంకరరావు, దబ్బాకుపల్లి, మక్కపేట సర్పంచులు కొట్టె నగేష్, గుడేటి శారమ్మ, సొసైటీ అధ్యక్షులు రంగిశెట్టి ముత్తయ్య, కొండబోలు బ్రహ్మం, నాయకులు కనగాల రమేష్, చింతకుంట్ల వెంకటరెడ్డి, గుండం తదితరులు పాల్గొన్నారు.

నందిగామలో

నందిగామ: నందిగామ నియోజకవర్గంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జాతీయజెండాను ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టారు. స్థానిక కోర్టుల ఆవరణలో న్యాయమూర్తులు వి శ్రీనివాసరావు, లక్ష్మీరాజ్యం, రియాజ్, రేష్మ జెండా వందనం చేశారు. ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డీవో పి సాయిబాబు, పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ హనీష్, కేడీసీసీ బ్యాంక్ ఆవరణలో డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం జాతీయజెండాను ఎగురవేశారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, సంస్థలల్లో జాతీయ జెండాను ఎగురవేసి జెండా వందనం చేశారు.

వలంటీర్లకు ప్రశంసాపత్రాలు..

అత్యుత్తమ సేవలందిస్తున్న వలంటీర్ల, మున్సిపల్ సిబ్బందికి కమిషనర్ డాక్టర్ జయరాం ప్రశంసాపత్రాలను అందజేసి అభినందించారు. వారి సేవలను కొనియాడారు.

కంచికచర్ల మండలంలో...

కంచికచర్ల : జాతిపిత మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆచరణలో చూపుతున్నారని ఎంపీపీ షేక్ మలక్‌బషీర్ కొనియాడారు.మండలంలోని పెండ్యాల జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో పాల్గొని జాతీయజెండాను ఆవిష్కరించారు.జెడ్పీటీసీ సభ్యులు వేల్పుల ప్రశాంతి, ఎంపీటీసీ సభ్యులు షేక్ బడేహజరత్, హెచ్‌ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో డీటీ నాగుల్‌మీరా, సర్కిల్ కార్యాలయం వద్ద సీఐ ఐవీ నాగేంద్రకుమార్, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ సుబ్రహ్మణ్యం, గండేపల్లిలో సర్పంచి బొక్కా రవికుమార్, పరిటాలలో సర్పంచి యద్దనపూడి ఆనందజ్యోత్స్నతోపాటు ఆయాగ్రామాల్లో సర్పంచులు జాతీయజెండాలను ఎగురవేసి జెండా వందనం చేశారు.

ఇంజినీరింగ్ కళాశాలల్లో..

స్థానిక మిక్, అమ్రితసాయి, ఎంవీఆర్ ఇంజినీరింగ్ కళాశాలల్లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాలల కరస్పాండెంట్లు ఎస్.చిన్ని, కె.రామ్మోహనరావు, ముత్తవరపు శ్రీనివాసబాబు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని జెండావందనం చేశారు.



పెండ్యాలలో ఎంపీపీ మలక్‌బషీర్, ఉపాధ్యాయులు



కంచికచర్ల రెవెన్యూ కార్యాలయ వేడుకల్లో డీటీ నాగుల్‌మీరా, అధికారులు,చిన్నారులు



వలంటీర్‌కు ప్రశంసాపత్రం అందజేస్తున్న నందిగామ కమిషనర్ డాక్టర్ జయరాం

వీరులపాడు మండలంలో..

వీరులపాడు: భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించించిన 1950 జనవరి 26వతేదీ యావత్ భారతావనికి సుదినమని ఎంపీపీ కోటేరు లక్ష్మీ పేర్కొన్నారు. మండల కేంద్రమైన జుజ్జూరు లోని మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ లక్ష్మి శుక్రవారం జాతీయజెండాను ఎగురవేశారు. బీఆర్ అంబేడ్కర్, మహాత్మాగాంధీ చిత్ర పటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో కుల,మత, లింగ, వర్ణ వివక్షకు తావులేకుండా ప్రతి ఒక్కరికి సమానంగా ప్రాథమిక హక్కులను కల్పించడం అందరికీ గర్వకారణమన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజ్యాంగ విలువలను పరిరక్షిస్తూ, మహనీయులు చూపిన బాటలో నడుచుకుంటున్నారని కొనియాడారు. జెండా వందనం కార్యక్రమంలో ఎంపీడీవో అరుంధతీ దేవి, ఈవో పీఆర్డీ ఏసుబాబు, ఎంఈవోలు వెంకటరత్నం, కెనడీ, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కోటేరు ముత్తారెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం, సర్పంచ్ రమావత్ కోటి, ఉప సర్పంచ్ పసుపులేటి సాయిబాబు, పీఏసీఎస్ చైర్మన్ పూలా రాంబాబు, వైస్ ఎంపీపీ నాగుల్‌మీరా పాల్గొన్నారు.

ఆయా కార్యాలయాల్లో..

రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఆశయ్యానాయక్, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ మహాలక్ష్మణుడు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్యాలయంలో ఏపీఎం జనార్దన్‌తోపాటు ఆయా ప్రభుత్వ కార్యాలయాలు, మండలంలోని పాఠశాలల్లో జాతీయజెండాలను ఎగురవేసి జెండా వందనం చేశారు.



జెండా వందనం చేస్తున్న వీరులపాడు ఎంపీపీ కోటేరు లక్ష్మి, టీచర్లు, విద్యార్థులు



జెండాకు వందనం చేస్తున్న వీరులపాడు ఎస్ఐ మహాలక్ష్మణుడు, పోలీసు సిబ్బంది

రాజ్యాంగం దేశ ప్రజలకు ఓ భరోసా...

నందిగామ టౌన్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రజలకు భరోసా అని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతిపిత మహాత్మాగాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి భారత స్వాతంత్ర్య సముపార్జనలో అమరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా జగన్‌మోహనరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రజలకు భరోసా కాగా, పాలకులకు మార్గనిర్దేశమని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26వతేదీ దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ రోజు అన్నారు. కుల, మత, పార్టీల భేదం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తూ ముఖ్యమంత్రి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాజ్యాంగ స్ఫూర్తిని తన పాలనలో కనబరుస్తున్నారని కొనియాడారు. రాష్ట్రంలో రాజ్యాంగాన్ని పరిరక్షించటంతోపాటు భారత రాజ్యాంగ ప్రతిష్టను పెంచేలా సీఎం జగనన్న పాలన సాగిస్తున్నారని వివరించారు. అనంతరం రైతు బజార్‌లో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని ఎమ్మెల్యే జగన్‌మోహనరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మహ్మద్ మస్తాన్, మున్సిపల్ వైస్ చైర్మన్లు ఓర్సు లక్ష్మి, పాకాలపాటి కిరణ్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, నాయకులు గుడివాడ సాంబశివరావు, చిరుమామిళ్ల చైతన్య కుమార్, పాములపాటి రమేష్, బాపట్ల సాంబయ్య, ఓర్సు జ్వాలా, మన్నెం దాసు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నందిగామలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ జగన్‌మోహనరావు

చందర్లపాడులో..

చందర్లపాడు మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ సుశీలదేవి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జ్యోతి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రామకృష్ణ జాతీయజెండాలను ఆవిష్కరించారు. మహనీయుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు జాతీయజెండాను ఎగురవేశారు. జెండా వందనం చేశారు. చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు.

రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్సీ శంకుస్థాపన

నందిగామ టౌన్: దేవాలయాల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని శాసన మండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణ కుమార్ తెలిపారు. పల్లగిరి గట్టుపై వేంచేసియున్న కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి కింద వరకు వేయనున్న మెటల్ రోడ్డు పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ముందుగా ఆలయంలోని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్సీ అరుణకుమార్ మాట్లాడుతూ ఆలయానికి ఒకమార్గం మాత్రమే ఉండటంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉండటంతో సొంత నిధులతో మెటల్‌రోడ్డు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నానన్నారు. అనంతరం ఆంజనేయ స్వామి వారి ఆలయ ఆవరణలోని గోశాలను పరిశీలించారు. బొల్లినేని శ్రీనివాసరావు, నెలకుదిటి శివ నాగేశ్వరరావు, పారుపల్లి హరిబాబు, వేల్పుల రమేష్, జేఈ రమేష్, కమిటీ సభ్యులు సూరె రామారావు, అనుమోలు పార్థసారధి పాల్గొన్నారు.



మెటల్ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్సీ అరుణకుమార్

షాదీఖానాకు స్థల వితరణ

చిల్లకల్లు(జగ్గయ్యపేట): చిల్లకల్లులో షాదీఖానా నిర్మాణం కోసం నందిగామ పట్టణానికి చెందిన హర్ష వితరణతో అందించిన ఎనిమిది సెంట్ల స్థలానికి సంబంధించిన పత్రాలను విప్ ఉదయభాను మతపెద్దలకు అందజేశారు. చిల్లకల్లులో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఉదయభాను, అనంతరం మసీదును సందర్శించి షాదీఖానా నిర్మాణం కోసం హర్ష అందించిన స్థలపత్రాలకు వారికి అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మండవ శ్రీనివాస్‌గౌడ్ గ్రామ కన్వీనర్ సుంకర వేణుగోపాలరావు, మాజీ సర్పంచ్ సంపత విజిత, ఉప్పుతోళ్ల వెంకటేశ్వర్లు, ముత్తినేని రమేష్, ఇబ్రాయిల్, యాకోబు, వెంకటేశ్వర్లు, పుల్లయ్య పాల్గొన్నారు.



ముస్లిం మతపెద్దలకు స్థలపత్రాలను అందజేస్తున్న విప్ సామినేని ఉదయభాను

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

గండేపల్లి(కంచికచర్ల) : రాష్ట్రంలో పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు మెరుగైన విద్యనందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తోందని జెడ్పీటీసీ సభ్యులు వేల్పుల ప్రశాంతి అన్నారు. మండలంలోని గండేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. అనంతరం జెడ్పీటీసీ సభ్యురాలు ప్రశాంతి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వైద్యం, విద్యారంగానికి పెట్టపీట వేస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించటంతోపాటు నాణ్యమైన విద్యనందిస్తున్నారని వివరించారు. సర్పంచి బొక్కా రవికుమార్, సొసైటీ అధ్యక్షుడు మట్టా శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచి బెల్లంకొండ సుబ్బారావు, నాయకులు కే రంగారావు, ఎస్ బాలాజీ, హెచ్‌ఎం రామకృష్ణ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



షాదీఖానా పనుల నిలుపుదలపై ముస్లింల నిరసన

టీడీపీ వారే అడ్డుకుంటున్నారంటూ ఆందోళన వ్యక్తం చేసిన ముస్లింలు



జగ్గయ్యపేట అర్బన్: జగ్గయ్యపేట నియోజకవర్గంలోని ముస్లింల కోసం ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను స్థానిక శాంతినగర్ పుట్టబజారులో రూ.75 లక్షల వ్యయంతో చేపట్టిన షాదీఖానా నిర్మాణాన్ని చూసి ఓర్వలేకనే టీడీపీ నాయకులు కోర్టులో కేసు వేసి పనులను నిలుపుదల చేయించారని ముస్లింలు ఆరోపించారు. షాదీఖానా నిర్మాణ పనులు నిలిచిపోవడాన్ని నిరసిసూ శుక్రవారం స్థానిక జామియా మసీదు కమిటీ ఆధ్వర్యంలో వందలాది మంది ముస్లింలు జగ్గయ్యపేటలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ముస్లింపెద్దలు మాట్లాడుతూ షాదీఖానా నిర్మాణానికి గతనెలలో విప్ ఉదయభాను, ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా శంఖుస్థాపన చేయగా, ఇది ఓర్వలేని టీడీపీవారు కోర్టులో కేసు వేసి పనులను నిలుపుదల కోసం స్టే తీసుకురావడం హేయమైన చర్య అని విమర్శించారు. షాదీఖానా నిర్మాణం కోసం అవసరమైతే ఆమరణ నిరాహారదీక్ష చేస్తామని హెచ్చరించారు. ఇకనైనా టీడీపీవారు ఇటువంటి చర్యలు మానుకుని, షాదీఖానా నిర్మాణానికి సహకరించాలని కోరారు.